# లోకం గ్రుడ్డిది

రచన:
శ్రీ వేముల ప్రభాకరుడు

'ఏమయ్యా యీ పండ్లెలా ఇస్తున్నావ్' నిగనిగ లాడుతున్న రెండు సేపులను పట్టుకొని చూపిస్తూ ప్రశ్నించాడో పెద్దమనిషి. పండ్లాయన మొగం వికసించినది. చేతిలో పట్టుకున్న గుడ్డలో హుశారుగా పండ్లను తుడుస్తూ 'మీరు కొంటానంటే యెలాగైనా కుదిరించి ఇస్తాను. ముందు మీరు కూర్చోండి' అని తన సహజధోరణిని ప్రదర్శిస్తూ బుట్టల ప్రక్కనున్న బూరుగు డబ్బివైపు చూపించాడు.

చేతిలో పట్టుకున్న పండ్లను త్రిప్పుకుంటూ, పరీక్షగా చూస్తూ ఆ బుర్ర మీసాల పెద్దమనిషి బూరుగు డబ్బపై పీటం వేయబోయాడు.

'ఆర్-ర్-రే ఆగండి సార్ డబ్బంతా దుమ్ము కొట్టుకొని ఉంది తుడుస్తాను. లేకపోతే మీ దోవతి మాసిపోతుం'దంటూ పండ్ల శివయ్య తన చేతిలోని గుడ్డతో డబ్బనంతా దులప సాగాడు.

డబ్బ శుభ్రమయింది. ఆ పెద్దమనిషి మెల్లిగా కూర్చున్నాడు. తన చేతిలోనున్న పండ్లను శివయ్య వైపు నెట్టి 'కోసి పెట్టవోయ్' అన్నాడు.

'ఓ దానికేం' పండ్లుకోసినాక ధరెంత చెప్పినా పారుతుందన్న సంతోషంలో శివయ్య ప్రక్కకే ఉన్న పిడికత్తిని పుచ్చుకొని కొయ్య మొదలెట్టాడు.

'ఆ...అన్నట్టు వాటి ధర అడగలేదు. నా మతిమరుపు మండా! చెప్పూ ఆ రెండు పండ్ల కెంతవుతుంది' తల గోక్కుంటూ ప్రశ్నించాడా పెద్దమనిషి.

'ఆరే భలేవారే మీరు పండైతే తిని చూడండి. ఎలాగుంటుందో! పండు తిన్నాక అప్పుడు నా పండు రుచి మీకు తెలుస్తుంది నే నడిగిన డబ్బులూ ఇవ్వ బుద్దిపుడుతుంది' తన సరుకుపైనున్న గట్టి విశ్వాసంతో మాట్లాడాడు.

'అలాగా! అయితే ఆ ముక్కల్నిటందివ్వు చూద్దాము, అంత బాగుంటా యంటావా?' సంశయిస్తూనే చేయి చాచాడు పెద్దమనిషి.

'అదేదో తేల్చుకొం'డంటూ కోసిన సేపు ముక్కల్నా పెద్దమనిషి కందించ సాగాడు శివయ్య.

పెద్దమనిషి ముక్క తరువాత ముక్కందు కుంటూ మూడు రూపాయల బిల్ చేశాడు, ఇది గ్రహించిన శివయ్య ఓ ద్రాక్ష గుత్తిని చేతిలోకి తీసుకొని 'అరకిలో అర్ధ రూపాయ మాత్రమే ఆరగిస్తానంటూరా?'

ఆశగా అడిగాడా పెద్దమనిషిని;

ధరలో తనకేం నిమిత్తము లేదన్నట్టే ఆయన 'ఆ కానివ్వవోయ్-తొందరగా' ద్రాక్షలను చూసి గుటికలు మ్రింగుతూ అన్నాడు.

'అబ్బ ఇవ్వాళ్ళ మొట్టమొదటి గిరాకి బలే మంచిది తట్టింది. భగవంతుడా ప్రొద్దంతా ఇలాగే ఉండేట్టు చూడు' మనసులోనే దేవుణ్ని ప్రార్థిస్తూ చూచిన ద్రాక్షలను ఆయన ముందు పెట్టాడు.

శివయ్యలా పెటాడో లేదో పండ్లను చటుక్కున అందుకొని గబగబా తినసాగాడా పెద్ద మనిషి. పళ్ళను తింటున్నాడే కాని ఆయన దృష్టంతా వీధి వైపే ఉంది. అటునుండాయన గారికెవరో వచ్చేదున్నట్టుంది. 'ఆ వాడిప్పుడే వచ్చేట్టు లేదు' అని మనసులోనే అనుకోవా లనుకున్న మాటను పొరపాటున పైకనేసి నాల్


'ఇంకెవరైనా ఉన్నారండీ వచ్చేవారు' ఆశగా అడిగాడు. ఆ వచ్చేవాడు తొందరగా వస్తే ఈ పెద్దమనిషితో పాటే పళ్ళారగిస్తాడని, పెద్ద మొత్తంలో బిల్ చేసి చూపించవచ్చునని వాడి ఆరాటం.

'అదే...అదే...మా స్నేహితు డొకడున్నాడు. ఇటే వస్తానని చెప్పాడు, పండ్లదుకాణం వద్ద కూర్చుంటూ రమ్మని చెప్పాను' అంటూ కొంత తటపటాయిస్తూ జవాబిచ్చాడు. అప్పటికే ఆయన అరకిలో ద్రాక్షలు పూర్తి చేశాడు. ఇపుడాయన మనసును కిస్మిస్‌లు లాగుతున్నాయి. మనసును కట్టిపెట్టడం ఆయన కిష్టం లేదు, అందుకే అవీ తెప్పించాడు. అన్నీ ఒకే సారి తినేయాలన్నంత ఆతృతలో తింటున్నాడు. ఇటు మన శివయ్యేమో నోటి లెక్కలు పెడుతున్నాడు. ఓమారు వేళ్ళపై లెక్కిస్తున్నాడు. ప్రొద్దుటినుండి గంటల తరబడి కూర్చున్నా ఆయనకీ పెద్దమనిషిది తప్ప వేరే గిరాకీ తట్టలేదు, వచ్చిన గిరాకైనా కనీసం పెద్దదైనందుకు ఆయనకు సంతోషంగానే ఉంది. అన్నట్టు ఆయన నోటి లెక్కలు పూర్తి కానే లేదు, ఇంకా లోలోన లెక్కించుకుంటూనే ఉన్నాడు.


ఈ పెద్ద మనిషి గారు జేబులన్నీ తడివి చూసి శివయ్యతో 'హోయ్ ఆ కిల్లీకొట్టుదగ్గర

పంపులు MAHENDRA మోటారులు

మీరు ఎక్కువ పంటలు పండించుటకు



మహేంద్ర



పంపులు, మరియు మోటారులను అమర్చండి

'మహేంద్ర' ఎలెక్ట్రిక్ మోటారులు, మరియు సెంట్రిఫ్యూగల్ పంపులు,

మోనో బ్లాక్స్, అన్ని సైజులలోనూ లభించును.

వివరములకు

MAHENDRA ENGINEERING WORKS,

6/433, P. N. PALAYAM ROAD, PULIYAKULAM, COIMBATORE-18.

నాకో సిగరెట్ ప్యాకెట్ పట్రా, నీ డబ్బుల్లో పాటే ఇచ్చేస్తా చిల్లర లేవు' అన్నాడు.

శివయ్య తొందరగా వెళ్ళాడు. ఆ పెద్దమనిషి చెప్పిందేదో పెద్ద సిగరెట్ డబ్బ పేరే ఉన్నట్టుంది, రెండు రూపాయలు ఖరీదు చేసింది. 'అమ్మబాబోయ్' అనుకున్నాడు శివయ్య. ప్యాకెట్ తెచ్చిచ్చి తన మొదటి డబ్బుకు దీని ...ర మనసులోనే జత చేస్తున్నాడు.

కాని ఆయనకు భంగం కలిగిస్తూ అక్కడికో మనిషి పరుగు పరుగున వచ్చేశాడు. వచ్చిన తని గుడ్డలన్నీ చెమటతో తడిసి పోయాయి. పరుగు పరుగున వచ్చాడు కాబట్టి మాట్లాడ లేక ఆయాసపడుతున్నాడు. తొందరలో దేని కైనా తట్టుకుందేమోదోవతి కాస్తా చినిగివుంది. ఆ చినిగిన దోవతి కొసనలాగే బొడ్లో దోపుకొని ఆ వ్యక్తి ఇంత దాకా పండ్లుకొని తింటున్న బుర్రమీసాల పెద్దమనిషి దగ్గరకు నడిచాడు. ఆయసి వ్యక్తిని చూసి ఆశ్చర్యపడుతూ 'ఆ... యేమయిందీ, ఇలా పరుగు పరుగున వచ్చావేం మీా అక్కయ్య కేదైనా ప్రమాదమా? చెప్పవోయ్ అలా చూస్తావేం?' అంటూ ఆతృతగా అడిగాడు. ఏదో ప్రమాదమే ముంచు కొచ్చుంటుంది యేం చెబుతాడోనని పండ్ల శివయ్య తన లెక్కలను కట్టిపెట్టి ఇటువైపుకు మరల్చాడు తన దృష్టిని.

కొట్టుకు సమీపంలో నున్న వ్యక్తులంతా యేదో విశేషమే అయివుంటుందని చుట్టూ మూగారు.

గాబరా పడిపోతున్న పెద్దమనిషిని చూసి మెల్లగా నోరు విప్పాడా ఆగంతకుడు.

'చిన్నమ్మాయికి ప్రమాదంగా ఉంది బావా' అని.

'ఆ... ఏమయిందీ... నా ముద్దుల బిడ్డ కేమయింది' వణుకుతున్న పెదవులను విప్పి మెల్లగా అడిగాడు.

'జరుగరానిదే జరిగింది బావా, కారుడీకొంది హాస్పిటలుకు తీసుకెళ్ళడానికి ఇప్పుడే ప్రయత్నం చేస్తున్నారు, నువ్వొస్తే డాక్టరు నడిగి అన్ని సంగతులు తెలుసుకోవచ్చు. పదా'

'అయితే పదా తొందరగా పదా' అడుగు ముందు కేశాడా పెద్దమనిషి. శివయ్యగుండె గుబేలుమంది. ప్రొద్దున్నుంచి తనకు గిరాకీ లేదని విచారపడకుండా ఈ పెద్దమనిషి దేవుడిలావచ్చి అయిదురూపాయల పండ్లుకొన్నాడు. కాని డబ్బులివ్వ లేదు. అంతే కాదు గల్లాలోనుండి ఓ రెండు రూపాయలు సిగరెట్ ప్యాకెట్టుకని ఇవతలి కీడ్పించాడు. పండ్లు తిన్నాక డబ్బులివ్వక పోతాడా అన్న ఆశతో శివయ్య కూర్చుండి పోయాడే కాని ఆయనకు పిడుగులా ఈ వార్త వస్తుందని, ఆ వార్త విని ఈ పెద్దమనిషి డబ్బు లివ్వకుండానే కదుల్తాడనీ అనుకోలేదు. తన కూతురు ప్రమాదంలో ఉదని ఆ పెద్ద మనిషి పోతుండగా, తన పండ్ల డబ్బివ్వమని యెలా అడగడం? యెటూ దిక్కుతోచక తికమక పడి పోతున్నాడు శివయ్య. కాని ఆ పెద్దమనిషి డబ్బు లివ్వకపోతే వచ్చేనష్టం తన కుటుంబాన్ని రెండు రోజులు మాడ్చి చంపుతాయని తెలిసి వచ్చి నట్టుంది. గబుక్కున లేచాడు.

ఆవతల పెద్దమనిషి అడుగుల వేగం హెచ్చుతుంది. ఆయన్ననుసరించే శివయ్య వెళ్ళాడు. శివయ్య ఉనికిని గ్రహించే నన్నట్లు ఆ పెద్ద మనిషి మరీ వేగంగా వెళ్తున్నాడు. అది నడక కాదు చిన్న తరహా పరుగు.

శివయ్య నోరు పెకిలింది ఒక పెద్దగావు కేక పెట్టాడు 'బాబూ నాడబ్బు లిచ్చిపొం'డని.

కాని ఈ మాటలా పెద్దమనిషి విన్నట్టు

లేదు. దుర్వార్త మోసుకొచ్చిన అగంతకుని వెంటపడి గబగబా వెళ్తున్నాడు. ఆ పెద్దమనిషి దూరమవుతున్న కొద్దీ శివయ్య మనసులో ఆందోళన ఎక్కువయింది.

'పైసలు పోతున్నాయి రేపు కడుపులోనికి రావాల్సిన మెతుకులూ పోతున్నాయి. కానీ యెలా...యెలా నిలేసి అడుగను!'

'పాపం ఆయనేమో కూతురు ప్రమాదంలో ఉందని పోతుంటే వీడు చూశారా ఈ పండ్లవాడు తన ముష్టి యేడు రూపాయలకు ఆయనను నిలేసి అడుగుతున్నాడని ఈ లోకం అనుకొంటుంది. కాని ఆ రూపాయలు లేకపోతే నాకు పొట్ట గడవదని వీరికేం తెలుసు.?

నా పిల్లలు రేపు వస్తుంటారని వీరికేం తెలుసు. అందుకే ఊరుకోను. ఊరుకో లేను. నా పిల్లలకు కూడు కావాలి...అవును, కూడు కావాలి శివయ్య పరుగుతీశాడు. బాబూ నా డబ్బులిచ్చి పోండి. యేడు రూపాయలు మాత్రమే. అది మీకో లెక్కకాదు. కాని అవి లేకపోతే నాకన్నం సున్నే...అయ్యా ఆగండి...ఆగండి...నా డబ్బులు..నాడబ్బులు ఇచ్చిపోండని అరుస్తూన్న శివయ్యను జనం చిరాకుగా చూసింది.

'యెంత కిరాతకుడో చూడండి వాడు. ఆపదలో వున్న పెద్ద మనిషిని లెక్కచేయకుండా యెలా అరుస్తున్నాడో ప్రేక్షకుడు. ఇహ అక్కడినుండి మొదలయ్యాయి వ్యాఖ్యానాలు.




జె బి ...

కలర్ శర్టులు, టీ శర్టులు, జట్టీలు, బిడ్డల జట్టీలు ప్రసిద్ధి చెందిన పేరు 'జె బి'

♦

స్త్రీల ఋతుక్రమ సమయాలలో ధరించుటకు నూచే ప్రత్యేకంగా తయారించిన జట్టీలు అత్యంత ఉపయోగమైనది.

♦

మా ఇతర తయారింపులు:—

♦ గుజరాత్ రాణి ఫ్లాప్.

♦ జె. బి, కంఫర్ట్ (ముందర జిప్పు, లోపల ఎలాస్టిక్.

♦ బ్రీస్-పిస్టోల్ కలరులలో

♦ 30'' మాసెర్ జె.బి. 28 మరియు 492

ఇవికాక అనేక రకములు తయారిసున్నాము,
భారతదేశమంతటనూ ఉపయోగించినవారు ప్రశంసించియున్నారు.

వివరములకు

JAYABHARATHI KNITTING COMPANY

VALI PALAYAM : : TIRUPUR-1.

Stockists: THE RAJAPUTANA TRADING HOUSE. No. 10, GODOWN ST, MADRAS-1.

'అదుగో చూశారా ఆ పండ్ల వాడెలా జనాన్ని త్రోసుకుంటూ ఆ పెద్ద మనిషి వైపు పరుగుతీస్తున్నాడో.....అరరే ఆ పెద్దమనిషి కనిపించడం లేదేం? ఆ...అదుగో పండ్లతను పడిపోయాడు పాపం, కాలునుండి రక్తంకూడా కారుతుందే' అని అంతదాకా ప్రత్యక్షవ్యాఖ్యానం చేసిన ఓ విద్యార్థి శివయ్య పడిపోయినవైపు పరుగు తీశాడు.

కారుతున్న రక్తాన్ని తుడుచుకుంటూ లేస్తున్న శివయ్య చుట్టూ జనం చేరారు. అది నడిరోడ్డవడం వల్ల వచ్చిపోయే వాహనాలకు ఆటంకం ఏర్పడి పోయింది. అది గమనించిన పోలీసతను పరుగు పరుగున శివయ్యను చేరుకున్నాడు. శివయ్యకు పోలీసతను ఆపద్బాంధవునిలా కనిపించాడు

'అయ్యా నా డబ్బు లిప్పించండి ఆ పెద్దమనిషిపోతున్నాడు.' అని కాళ్ళు పట్టుకున్నాడు.

కాని-వచ్చిపోయే వాహనాల కడ్డు తగిలి వీడు నాకో పని తగిలించాడన్న కోపంలో పోలీసతను తన కాళ్ళు పట్టుకున్న శివయ్య చేతుల్ని గట్టిగా పట్టుకొని లేబట్టి 'వెదవా డబ్బులా... డబ్బులనీ నీ యేడు రూపాయల కోసమే ఏడుస్తున్నావు కాని...అటు చూడు ఎన్ని వాహనాలాగి పోయాయో?' నని గట్టిగా కేకలు వేస్తూ రోడ్డుపైనుండి, బరబరా శివయ్యను ప్రక్కకు లాక్కెళ్ళి పడేసి వెళ్ళిపోయాడు.

రోడ్డు వొరుపుకు కాలు గాయంనుండి రక్తం మరింత కారుతుంది. శివయ్యకు మనసు మనసులో లేదు. ప్రొద్దున్నుండీ కూర్చుండి సంపాదించాననుకున్న నాలుగు డబ్బులు పోయాయి. నలుగురిలో పరువు పోయింది. పలువురితో తిట్లు తిన్నాను. చివరికి పోలీసోడితో ఈడ్పించబడ్డాను. ఇన్ని శిక్షలు నే నొక్కణ్నే అనుభవించాను, మరి నేను చేసిన తప్పేంటి?

ఎవరినీ కొట్టలేదు, ఎవరినీ తిట్టలేదు, ఎక్కడా దొంగతనం చేయలేదు, ఎవర్నీ బిచ్చమడుగలేదు, నా పళ్ళకు పైస లడిగానంతే, నా శ్రమకు ఫలితాన్నాశించానంతే అది తప్పా?' దీర్ఘాలోచనలో పడిపోయాడు. తను చేసిన తప్పేంటా అని మాత్రమే ఆలోచిస్తున్నాడు. కాని యెదుటి వాన్నిగూర్చి గానీ వాడి తప్పును గూర్చి కానీ ఆలోచించటం లేదు. పాపం ఆయనకేం తెలుసు ఆ వచ్చిన పెద్ద మనిషి మోసగాడనీ తన పొట్ట నింపుకోడానికని వచ్చి హాయిగా పండ్లుతిని అబద్ధం వార్త చెప్పించుకొని, అక్కడనుండి ఆపదలో ఉన్నవాడికి మల్లే జారుకున్నాడని? ఆయనకే కాదు ఈ లోకంకు కూడా తెలియదు.



మీ నగలకు అతి ప్రకాశమునిచ్చునది!!

# విజయలక్ష్మి వజ్రములు

అన్ని రంగులలోనూ దొరకును.
చక్రసాన, పట్టి, రోస్ కమలములు
మా ప్రత్యేకత.